PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 163 | 19 శనివారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

## మీ ఆశీస్సులు నాకు కొత్త శక్తినిచ్చాయి...

● పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మోదీ కృతజ్ఞతలు



● దేశవ్యాప్తంగా చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించిన ప్రధాని
● వికసిత భారత్ నిర్మాణం కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

తన పుట్టినరోజు సందర్భంగా దేశవిదేశాల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు, ఆశీస్సులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు చూపిన ప్రేమ, ఆప్యాయత తనను ఎంతగానో కదిలించాయని, భారత ప్రజలకు సేవ చేసేందుకు కొత్త శక్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియాలో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు. "దేశవ్యాప్తంగా, ప్రపంచ నలుమూలల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు, ఆశీస్సులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి ఒక్కరి ఆత్మీయ పదం నాకు అమూల్యమైనది. ...మిగతా 2 లో...



## నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

● నందిగ్రామ్ బరి నుంచి తప్పుకున్న మమత వర్గం అభ్యర్థి
● కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించిన దీదీ
● ఇండియా కూటమి ఐక్యత కోసమే ఈ నిర్ణయమన్న మమత
● బీజేపీ ఒక జుమ్లా పార్టీ అని తీవ్ర విమర్శలు

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నందిగ్రామ్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు.

...మిగతా 2 లో...

## సీఎం విజయ్ కీలక నిర్ణయం.. పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం!

● తమిళనాడులో సీఎం విజయ్ ప్రభుత్వం కొత్త పథకం
● ఎన్నికల హామీ మేరకు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టిన శిశువులకు గ్రాము బంగారు ఉంగరం
● 'తైమామన్ తంగ మోతిరం' పేరుతో స్కీమ్ అమలు
● ఉపఎన్నికల నేపథ్యంలో రెండు నియోజకవర్గాల్లో పథకానికి ఈసీ బ్రేక్



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. ఎన్నికల హామీ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకు ఒక గ్రాము బంగారు ఉంగరాన్ని బహుమతిగా అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అక్టోబర్ 6న జరగనున్న అసెంబ్లీ ఉపఎన్నికల నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.'తైమామన్ తంగ మోతిరం' (మేనమామ బంగారు ఉంగరం)' పేరిట రూపొందించిన ఈ పథకాన్ని సెప్టెంబర్ 28న అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ఏడాది జూన్ 22వ తేదీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన శిశువులందరికీ ఈ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హులైన లబ్ధిదారులకు సెప్టెంబర్ 22 నుంచి ఉంగరాల పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం రూ. 755 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.తమిళనాడు శాశ్వత నివాసితులై ఉండి, పోర్టల్‌లో =జన ఐడీతో నమోదైన తల్లులకు జన్మించిన శిశువులు ఈ పథకానికి అర్హులు. తొలి దశ అమలు కోసం ఇప్పటికే 1.28 లక్షల బంగారు ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ప్రతి ఉంగరానికి ఒక ప్రత్యేక సీరియల్ నంబర్‌ను కేటాయించారు. ప్రాథమికంగా 107 పంపిణీ కేంద్రాల ద్వారా ఈ ఉంగరాలను అందజేస్తారు. భవిష్యత్తులో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయంలోనే శిశువులకు వీటిని అందించేలా పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ...మిగతా 2 లో...

### చంద్రబాబు చేతుల మీదుగా.. విశాఖలో

## చారిత్రక ఘట్టం...



● విశాఖలో 40 ఏళ్ల సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం
● రూ.8,874 కోట్ల విలువైన 399 ఎకరాల భూమి క్రమబద్ధీకరణ
● ఇంటిపై పూర్తి హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్న ముఖ్యమంత్రి
● విశాఖ అభివృద్ధిలో పేదలను భాగస్వాములను చేస్తామని వెల్లడి

**రేపు 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు**

"విశాఖపట్నంలో దశాబ్దాలుగా నెలకొన్న ఒక జటిల సమస్యకు పరిష్కారం లభించింది. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని, వాటిపై యాజమాన్య హక్కుల కోసం 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్య తరగతి కుటుంబాల కల రేపు సాకారం కానుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విశాఖపట్నం వేదికగా ఈ చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. మొత్తం 28,445 కుటుంబాలకు రూ.8,874 కోట్ల విలువైన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజేయనున్నారు.దశాబ్దాల సమస్యకు ఫుల్‌స్టాప్ విశాఖ నగర పరిధిలోని అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో పేదలు ఇళ్లు నిర్మించుకుని దశాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే, ఆ ఇంటి స్థలంపై వారికి పూర్తి హక్కులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తిని అమ్ముకోలేని, బదలాయించలేని పరిస్థితితో పాటు, భవిష్యత్తుపై భరోసా కరవైంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. మొత్తం 399 ఎకరాల విస్తీర్ణంలోని 19,33,853 చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, ఆయా కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. విశాఖలో ఇంత భారీ స్థాయిలో భూముల క్రమబద్ధీకరణ చేపట్టి పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి. ...మిగతా 2 లో..."

## అంబటి రాంబాబుకు మరో షాక్.. విచారణకు రావాలంటూ ఈడీ నోటీసులు

● అంబటికి ఈ నెల 11వ తేదీన ఈడీ నోటీసులు
● విచారణకు హాజరు కావాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్న వైనం
● అయితే ఆ నోటీసులు తనకు అందలేదన్న అంబటి
● దాంతో, నేడు ఫోన్ ద్వారా సమాచారం అందించిన అధికారులు
● ఇప్పటికే అంబటిపై పలు కేసులు నమోదు



వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలంటూ ఈ నెల 11వ తేదీనే నోటీసులు పంపినట్టు ఈడీ అధికారులు ఆయనకు నేడు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే తనకు నోటీసులు అందలేదని ఈడీ అధికారులకు అంబటి తెలిపారు. దీంతో, విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ ఆయనకు అధికారులు స్పష్టం చేశారు. పలు వివాదాస్పద అంశాలు, చట్టపరమైన కేసుల్లో వార్తల్లో నిలిచిన ఆయనకు, ఈడీ నేరుగా సమన్లు జారీ చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.గతంలోనే అంబటి రాంబాబుపై పలు పోలీస్ కేసులు నమోదు కావడంతో పాటు, ఆయన సుమారు 18 రోజుల పాటు రిమాండ్‌లో కూడా ఉన్నారు. ...మిగతా 2 లో...



## 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

● టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం
● మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు
● ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు
● రెండు టీఎంసీ వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం
● కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని ఈసీ ఆదేశం

పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మమతా లను చీల్చే ందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపిం చారు. 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

### పోర్టు ఆధారిత అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి.. ఒకేసారి 28 ప్రాజెక్టులు..

## 20,000 ఉద్యోగాలు...

● రూ.22,177 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
● ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 19,739 మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు
● ఏపీని హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం
● ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో నిలిచిన తిరుపతి జిల్లా
● ఆమోదం పొందిన ప్రాజెక్టులను 6 నెలల్లో ప్రారంభించాలని సీఎం ఆదేశం



ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.22,177.84 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 19,739 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన, ఐటీ, ఆహార శుద్ధి, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన ఈ ప్రతిపాదనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ప్రభుత్వరాలని ఆదేశించారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పరిశోధన, డిజైన్, తయారీతో కూడిన పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగాల్లో పెట్టుబడుల కోసం తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ...మిగతా 2 లో...

## సుప్రీంకోర్టుకు వెళ్లను: దానం నాగేందర్ కీలక ప్రకటన

● అనర్హత వేటుపై హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపిన దానం
● సుప్రీంకోర్టుకు వెళ్లే ఉద్దేశం లేదని స్పష్టీకరణ
● ప్రజాక్షేత్రంలో, ఎన్నికల్లోనే పోరాడతానని వెల్లడి
● పోరాటాల ద్వారానే ఈ స్థాయికి వచ్చానన్న దానం నాగేందర్



తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించే ఉద్దేశం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పును తాను గౌరవిస్తున్నట్టు పేర్కొన్న ఆయన, మీడియా సమావేశంలో తన తదుపరి నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ, "ప్రజాక్షేత్రంలోనే, ఎన్నికల్లోనే అన్ని విషయాలు తేల్చు కుంటాం. నాకు ఎన్నికల్లో పోటీ చేయడం కొత్తేమీ కాదు. అనేక పోరాటాల ద్వారానే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజల మద్దతుతో పోరాడి విజయం సాధిస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు. కాగా, పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో హైకోర్టు, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, నాగేందర్ మాత్రం తన పోరాటాన్ని ప్రజాక్షేత్రానికే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నారు.

# చంద్రబాబు చేతుల మీదుగా.. విశాఖలో చారిత్రక ఘట్టం...

మొదటిపేజీ తరువాయి

### పేద కుటుంబాల కలను నిజం చేస్తున్నా: సీఎం చంద్రబాబు

ఈ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "తమకంటూ పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలనేది ప్రతి ఒక్క కుటుంబ కల. అలాంటి వేల మంది కలను నిజం చేసేందుకే విశాఖ వస్తున్నా" అని ఆయన పోస్ట్ చేశారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, 28 వేల కుటుంబాలకు వారి నివాసాలపై పూర్తి హక్కు కల్పించే చరిత్రాత్మక సందర్భమని పేర్కొన్నారు. ఈ పట్టాతో ప్రతి కుటుంబానికి విలువైన ఆస్తి, భవిష్యత్తుకు భద్రత, పిల్లలకు వారసత్వ సంపదతో పాటు ఆత్మగౌరవం, భరోసా లభిస్తాయని సీఎం వివరించారు. దశాబ్దాలుగా ఎదురుచూసిన కుటుంబాల ఆనందం చూడటమే ప్రభుత్వానికి నిజమైన సంతృప్తి అని ఆయన అన్నారు. 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నించి కొన్ని జీవోలను జారీ చేసినా, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అది పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదు. మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా సమీక్షల్లో ప్రజాప్రతినిధులు ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకురావడంతో, అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లోని ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

### మండలాల వారీగా లబ్ధిదారులు

ఈ క్రమబద్ధీకరణ ద్వారా గాజువాక నుంచి భీమిలి వరకు అనేక ప్రాంతాల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. అత్యధికంగా విశాఖ రూరల్‌లో 9,261 కుటుంబాలు, గాజువాకలో 4,353, ములగాడలో 4,213, గోపాలపట్నంలో 3,253, పెందుర్తిలో 2,722, పెదగంట్యాడలో 1,910, మహారాణిపేటలో 1,235, సీతమ్మధారలో 668, భీమిలిలో 464, ఆనందపురంలో 349, పద్మనాభంలో 17 కుటుంబాలు ఈ ప్రయోజనం పొందనున్నాయి.

### సీఎం పర్యటన వివరాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉదయం 10.30 గంటలకు విశాఖకు చేరుకుంటారు. ముందుగా ఆర్‌కే బీచ్‌లో 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, మత్స్యకారులతో ముచ్చటిస్తారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని, లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తిరిగి అమరావతికి ప్రయాణమవుతారు.

# మీ ఆశీస్సులు నాకు కొత్త శక్తినిచ్చాయి...

మొదటిపేజీ తరువాయి

ఇది ప్రజలకు సేవ చేసేందుకు నాకు పునరుత్తేజాన్ని ఇస్తుంది" అని ప్రధాని తన పోస్టులో తెలిపారు. తన పుట్టినరోజున దేశవ్యాప్తంగా ఎందరో పౌరులు 'సేవా' కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. నిస్వార్థ సేవ మన జాతీయ స్ఫూర్తిలో అంతర్భాగమని, అది సామాజిక బంధాలను బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యాన్ని ప్రధాని గుర్తుచేశారు. "వికసిత భారత్ నిర్మాణానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు. ప్రధాని పుట్టినరోజున అధికారిక కార్యక్రమాలకు బదులుగా రక్తదాన శిబిరాలు, పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటడం, ఉచిత వైద్య శిబిరాలు వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ఇటీవలి కాలంలో ఆనవాయతీగా మారింది. రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, కళాకారులతో పాటు సామాన్య పౌరులు సైతం ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. వ్యక్తిగత మైలురాళ్లను సైతం జాతీయ లక్ష్యాలతో అనుసంధానించడం ద్వారా దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ప్రధాని సందేశంలో మరోసారి స్పష్టంగా కనిపించింది.

## పోర్టు ఆధారిత అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి.. ఒకేసారి 28 ప్రాజెక్టులు..

# 20,000 ఉద్యోగాలు...

మొదటిపేజీ తరువాయి

### నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులే లక్ష్యం

రాష్ట్రంలోని యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 10వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. శ్రీసిటీ వంటి పారిశ్రామిక కేంద్రాల వల్ల తిరుపతి జిల్లా ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో, తూర్పుగోదావరి 12వ స్థానంలో నిలిచాయని, వీటిని టాప్-5కి తీసుకురావడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 'వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వీటితో పాటు రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఆమోదం పొందిన ప్రాజెక్టులను కేవలం ఆరు నెలల వ్యవధిలో ప్రారంభించేలా పర్యవేక్షించాలని అధికారులకు గడువు విధించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి. నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఎస్ఐపీబీ ఆమోదం పొందిన 28 ప్రాజెక్టుల పూర్తి వివరాలు:

1.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- కడప జిల్లా -- రూ.950 కోట్ల పెట్టుబడి -- 90 ఉద్యోగాలు. 2.సాయి బయోఎనర్జీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ లిమిటెడ్ -- నంద్యాల జిల్లా -- రూ.168.56 కోట్లు -- 600 ఉద్యోగాలు. 3.ఎం. వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎం= టెర్రావాంట్ జీఎ) -- శ్రీ సత్యసాయి జిల్లా -- రూ.3,078 కోట్లు -- 1,300 ఉద్యోగాలు. 4.రిజాల్వెన్ టూ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ -- కర్నూలు -- రూ.980 కోట్లు -- 250 ఉద్యోగాలు. 5.ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ -- విశాఖపట్నం -- రూ.100 కోట్లు -- 2,400 ఉద్యోగాలు. 6.డెలాయిట్ -- విశాఖపట్నం -- రూ.43.75 కోట్లు -- 2,500 ఉద్యోగాలు. 7.ఫోటాన్‌కోర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.9 కోట్లు -- 45 ఉద్యోగాలు. 8.వెరిడాటా హెల్త్ ఇంక్. -- అమరావతి -- రూ.4.5 కోట్లు -- 50 ఉద్యోగాలు. 9.క్వాన్‌ఫ్లుయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.5 కోట్లు -- 30 ఉద్యోగాలు. 10. ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.35 కోట్లు -- 175 ఉద్యోగాలు. 11. క్వాంటమ్ కోడాన్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.167 కోట్లు -- 126 ఉద్యోగాలు. 12. శ్రిష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.100 కోట్లు -- 110 ఉద్యోగాలు. 13. ఆరోహక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.62 కోట్లు -- 300 ఉద్యోగాలు. 14. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ -- మచిలీపట్నం -- రూ.8,000 కోట్లు -- 8,000 ఉద్యోగాలు (3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష). 15. మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ -- పల్నాడు -- రూ.3,000 కోట్లు -- 2,000 ఉద్యోగాలు. 16. క్యాటర్‌పిల్లర్ ఇంక్. -- శ్రీసిటీ, తిరుపతి -- రూ.150 కోట్లు -- 80 ఉద్యోగాలు. 17. ఎంఏఎఫ్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ -- కుప్పం, చిత్తూరు -- రూ.215 కోట్లు -- 2,560 ఉద్యోగాలు. 18. దాల్మియా సిమెంట్ -- కడప -- రూ.395.23 కోట్లు. 19. అగర్వాల్ ఫౌండ్రీస్ -- నెల్లూరు -- రూ.549 కోట్లు -- 245 ఉద్యోగాలు. 20. శ్రీ వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- నెల్లూరు -- రూ.222.63 కోట్లు -- 300 ఉద్యోగాలు. 21. శ్రీ వసుధ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అనంతపురం -- రూ.254.06 కోట్లు -- 350 ఉద్యోగాలు. 22. రావోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- చిత్తూరు -- రూ.1,388.14 కోట్లు -- 1,000 ఉద్యోగాలు. 23. కెల్లాగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- శ్రీ సిటీ, సత్యవేడు -- రూ.211.70 కోట్లు -- 30 ఉద్యోగాలు. 24. ఎపిటోమ్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ -- నెల్లూరు -- రూ.530.65 కోట్లు -- 238 ఉద్యోగాలు. 25. హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- విజయనగరం, తిరుపతి -- రూ.1,127 కోట్లు -- 195 ఉద్యోగాలు. 26. గ్రాండ్ తిరుపతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- తిరుపతి -- రూ.188.11 కోట్లు -- 851 ఉద్యోగాలు. 27. సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.167 కోట్లు -- 600 ఉద్యోగాలు. 28. జేఎల్ అసోసియేట్స్ -- కడప -- రూ.53.25 కోట్లు -- 314 ఉద్యోగాలు.

## నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు..

## కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

మొదటిపేజీ తరువాయి

తమ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకున్న నేపథ్యంలో, బీజేపీకి వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి ఐక్యతను చాటేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే, మమత నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి సంచితా ప్రధాన్ అనూహ్యంగా తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామంతో తాము మరో అభ్యర్థిని బరిలోకి దించబోమని, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తామని మమతా బెనర్జీ వెల్లడించారు. ఈ సందర్భంగా మమత బెనర్జీ మాట్లాడుతూ, "మేము పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టడమే మా లక్ష్యం. ఇండియా కూటమికి మా పూర్తి సంఘీభావం ఉంటుంది" అని పేర్కొన్నారు. అంతకుముందు రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనకు ఫోన్ చేశారని, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సైతం మద్దతు తెలుపుతూ సందేశం పంపారని ఆమె వివరించారు. ఇదే క్రమంలో బీజేపీని ఒక 'జుమ్లా పార్టీ'గా ఆమె అభివర్ణించారు. రాష్ట్ర సచివాలయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన తర్వాత సంచితా ప్రధాన్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడం గమనార్హం. కాగా టీఎంసీలోని రెండు వర్గాలకు ఎన్నికల సంఘం కొత్త గుర్తులను కేటాయించింది. మమత వర్గానికి 'ఫుట్‌బాల్ ప్లేయర్', ప్రత్యర్థి వర్గానికి 'ఎన్వలప్' గుర్తులను కేటాయించిన సంగతి తెలిసిందే.

## 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'..

## ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. 'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా' అంటూ విమర్శలు చేశారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఫ్లవర్స్ అండ్ గ్రాస్' గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు చేశారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతల ఆరోపణలేనని, ఎన్నికల సంఘం మాత్రం తన మధ్యంతర ఉత్తర్వుల్లో రెండు వర్గాల హక్కులను సమానంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

# పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది

## -మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

## -నూతనంగా పదవులు పొందిన వారిని ఘనంగా సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం

ప్రజా సీమ

:

పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ల ఆశీస్సులతో పదవులు పొందిన వారిని మంథని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శిగా ఎన్నికైన ఆరెల్లి కిరణ్ గౌడ్, మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం చైర్మన్ గా నియామకమైన వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గా నియామకమైన గుండ రాజు లను మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పాలకవర్గం తరుపున వారిని ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పథకాలను, మంథని నియోజకవర్గంలో, మంథని మున్సిపల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆరెల్లి కిరణ్ గౌడ్ కి సూచించారు, శ్రీ లక్ష్మీనారాయణ ఆలయ చైర్మన్ వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గుండ రాజు లకు రాబోయే పుష్కరాలను విజయవంతం చేయాలని, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని, శ్రీ లక్ష్మీనారాయణ ఆలయం వద్ద ఏ పండుగ జరిగిన భక్తులు ఎక్కువగా వస్తారు. కాబట్టి తగిన భద్రతలు చేపట్టి, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లకు సూచించడం జరిగింది. మీ ముగ్గురికి కూడా మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల, మా పాలకవర్గం కూడా మీకు ఎల్లప్పుడూ మద్దతు గా ఉంటమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి ఆరెల్లి కిరణ్ గౌడ్, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం చైర్మన్ వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గుండ రాజు లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం విజయ్ కీలక నిర్ణయం..

## పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం!

మొదటిపేజీ తరువాయి

మధురాంతకం, ధరాపురం నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ పథకం ప్రకటన వెలువడింది. అయితే, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున, ఈ రెండు నియోజకవర్గాల్లో పథకాన్ని ప్రారంభించేందుకు ఎన్నికల సంఘం (ఈసీ) అనుమతి నిరాకరించింది. తమిళ సంప్రదాయాలను గౌరవించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# మంథని శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గా గుండా రాజు

## -నియామకపు ఉత్తర్వులను అందజేసిన మంత్రి శ్రీధర్ బాబు

## -ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్న గుండా రాజు

ప్రజా సీమ

: మంథని పట్టణంలోని గోదావరి నది ఒడ్డునగల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా బోయిని పేట మాజీ వార్డు సభ్యుడు గుండా రాజు నియామక మయ్యారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం గుండా రాజు ను దేవాలయ చైర్మన్ గా నియమించిన ఉత్తర్వులను అంద జేశారు. శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాల యం చైర్మన్ గా తనను నియమి ంచడం పట్ల గుండారాజు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బోయినిపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా గుండా రాజు పేర్కొన్నారు. గుండా రాజుకు శ్రీ గౌతమేశ్వర దేవాలయ చైర్మన్ పదవి రావడం పట్ల మంథని పట్టణంలోని ముదిరాజులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

ఇంత భారీ స్థాయిలో పోలీసు బలగాలతో రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని స్పష్టం చేసిన హరీశ్ రావు, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను కోరారు. తాను ఎన్నడూ భూకబ్జాలకు పాల్పడలేదని, ప్రజాధనాన్ని దోచుకోలేదని స్పష్టం చేశారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో స్పష్టంగా ఉన్నాయని, వాటిని గమనించిన ప్రజలు తనను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు.

# అంబటి రాంబాబుకు మరో షాక్.. విచారణకు రావాలంటూ ఈడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే అభియోగంపై తిరుపతి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి విచారణకు రావాలని ఇటీవల నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. వీటికి తోడు ఇప్పుడు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వ్యవహారాల్లో ఈడీ అధికారులు నోటీసులు ఇవ్వడం గమనార్హం. మరోవైపు, అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు రావడంపై వైసీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే పోలీసులను, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి తమ నేతలపై కుట్రపూరితంగా కేసులు బనాయిస్తోందని ఆరోపిస్తున్నారు.

ప్రజా సీమ

# వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలని ప్రత్యేక పూజలు

ప్రజా సీమ

కొవ్వూరు నియోజకవర్గం, చాకలి మండలం చాగల్లు గ్రామంలో తెలగ కాపు సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో దర్శకుడు వి.వి. వినాయక్ సోదరుడు వైసిపి నాయకులు సురేందర్ పాల్గొని, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజల కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని కాంక్షిస్తూ, ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం, పూజలు నిర్వహించిన వినాయక స్వామి చిత్రపటాన్ని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజనగరం నియోజకవర్గ పరిశీలకులైన తోట రామకృష్ణ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.




# భాకరాపేట లో జై బోలో గణేష్ మహరాజ్ కి గణనాధుడి ఊరేగింపు







## గణపతి పప్పా మోరియా

## మేళతాళాలతో ఘన ఊరేగింపు..

సిద్ధవటం ,ప్రజా సీమ:

సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలోని రామాలయం వీధిలో 22వ వార్షిక వినాయక ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ముగిశాయి. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వినాయక స్వామివారి లడ్డూ వేలంపాటలో రూ.1,55,000కు తుర్ర వెంకటసుబ్బయ్య దక్కించుకున్నారు.ఉత్సవ ప్రాంగణంలో భక్తులు, యువకులు, స్థానికులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. అనంతరం మేళతాళాలు, డప్పుల నడుమ ఘనంగా స్వామివారి ఊరేగిస్తూ ముందుకు సాగారు"అందరూ సుఖసంతోషాలతో ఉండాలి"ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో గ్రామం, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలు తొలగిపోయి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని వినాయక స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.వినాయక నిమజ్జన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. భక్తి, ఉత్సాహం, ఆనందోత్సాహాల మధ్య వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా ముగిసింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది అనంతరం స్వామివారిని సిద్ధవటం పెన్నా నదికి నిమజ్జనానికి తరలించడమైనదని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు పిల్లలు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

# మట్టి తరలింపు లారీని నిలిపివేసిన టీడీపీ నేతలు

ప్రజా సీమ

తాళ్లపూడి మండలం తుపాకులగూడెం ప్రాంతంలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారంటూ గజ్జరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు డి.శేషు, గన్నిన సత్తిబాబు లారీని నిలిపివేశారు. స్థానిక పరిశ్రమ యాజమాన్యం పొలం పుంతదారిని వాడుకుంటూ అక్రమంగా మట్టిని తరలిస్తోందని వారు ఆరోపించారు. దీనికి రెవెన్యూ అధికారుల అనుమతులు ఉన్నాయని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఈ క్రమంలోనే పైడిమెట్ట ఎత్తిపోతల పథకానికి చెందిన డి.సి (నుయ్యి) ని ధ్వంసం చేశారని, దీనిపై అధికారులెవరూ సరైన సమాధానం చెప్పడం లేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి పోలీసు 100 నంబరుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మరోవైపు తమ పరిశ్రమ ప్రాంగణంలో ఉన్న మట్టిని తామే తొలగించుకుంటుంటే, టీడీపీ నాయకులు అనవసరంగా వచ్చి తమ సిబ్బందిని అడ్డుకుని గొడవకు దిగారని పరిశ్రమ ప్రతినిధులు స్పష్టం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ వార్తకు మంచి వెడ్డింగ్స్ 4 పెట్టి ఇవ్వండి





# గంజాయి, సోషల్ మీడియా పే ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు





ప్రజా సీమ:

రాజమహేంద్రవరం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ ఈగల్ టీమ్, సౌత్ జోన్ ఈగల్ టీమ్ మరియు బొమ్మూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కేశవ్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం హుక్కుంపేటలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో సుమారు 250 మంది విద్యార్థులకు డ్రగ్స్ మరియు సామాజిక అంశాలపై శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, యువత మరియు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల నష్టాల గురించి విపులంగా వివరించారు. గంజాయి, ఇతర డ్రగ్స్‌కు బానిసలైతే నరాల బలహీనత, జ్ఞాపకశక్తి తగ్గడం, తీవ్రమైన మానసిక ఆందోళన వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, చివరకు ఇవి ప్రాణాలకే ప్రమాద కరంగా మారుతాయని హెచ్చరించారు. ఒక్కసారి మత్తు పదార్థాల ఉచ్చులో పడితే చదువు, శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, నేరాల బాట పట్టి జీవితం పూర్తిగా నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగంలో భాగస్వాములైతే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని, క్రిమినల్ కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు, ఉన్నత అవకాశాలు శాశ్వతంగా దూరమవుతాయని స్పష్టం చేశారు.దీనితో పాటు సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా వ్యక్తిగత వివరాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయాలు, వికృత చేష్టలు గమనిస్తే వెంటనే పోలీసులను ఎలా సంప్రదించాలో, '100' లేదా '112' నంబర్లను ఉపయోగించి సమాచారం ఎలా అందించాలో వివరించారు. సైబర్ మరియు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని, ఏ చిన్న అనుమానం వచ్చినా భయపడకుండా పోలీసుల సహాయం తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల జోనల్ ఇంచార్జి టి. మురళీధర్, ప్రిన్సిపాల్ జి.కె. జగన్నాథం, ఏజీఎం డి. గిరి తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

ప్రజా సీమ

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో, గోదావరి తీరాన వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధికి సహకరించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు టీడీపీ యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్యను ఆలయ చైర్మన్ సొలస విశ్వనాథం, సెక్రటరీ సొలస గాంధీలతో కూడిన బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించింది.రానున్న పుష్కరాలను పురస్కరించుకుని ఆలయానికి తరలివచ్చే వేలాది మంది భక్తులకు, ప్రయాణికులకు నిరంతర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు ఆలయానికి చెందిన ఆక్రమణకు గురైన భూములను తక్షణమే పరిరక్షించాలని, ఆలయ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుండి పుష్కర ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా చొరవ చూపాలని విక్రమాదిత్యను కోరారు.ఈ కార్యక్రమంలో పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు ముళ్లపూడి శ్రీరామచంద్రమూర్తి, ఆలయ చైర్మన్ సొలస విశ్వనాథం, సెక్రటరీ సొలస గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# నాయిని చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌస్ అలాం..

ప్రజా సీమ

జమ్మికుంట పట్టణంలో జరగనున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం నాయిని చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ గౌస్ అలాం, పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, వేగవంతంగా నిర్వహించేందుకు మూడు క్రేన్లతో నిమజ్జన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, ఏసీపీ శ్రీమతి మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి వసతి, లైటింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చనున్నట్లు తెలిపారు.పట్టణ ప్రజలు గణేష్ మండపాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం మరియు పోలీసు శాఖ జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని, భక్తి శ్రద్ధలతో





# డాక్టర్ చందన ఆధ్వర్యంలో పేషంట్ సేఫ్టీ డే, అవగాహన కార్యక్రమం..

ప్రజా సీమ

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన ఆధ్వర్యంలో ప్రజలకు పేషంట్ సేఫ్టీ డే మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రభుదాసు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్, హాజరై మాట్లాడుతూ ఆరోగ్య సేవలు పొందుతున్న ప్రతి రోగికి సేఫ్, క్వాలిటీ మరియు రోగికి భద్రత వైద్యం అందించే సమయంలో సంభవించే ప్రమాదాలను తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశం అని దీర్ఘకాలిక వ్యాధులు అయిన గుండె జబ్బులు,మధుమేహం, క్యాన్సర్ మరియు శ్వాసకోశ వ్యాధుల చికిత్సలో రోగులకు సురక్షితమైన వైద్యం అందేలా చూడడం తప్పులను నివారించడం వైద్య చికిత్స మందుల వాడకం మరియు రోగ నిర్ధారణలో జరిగే పొరపాట్లను తగ్గించడం,రోగుల భాగస్వామ్యం, వైద్య చికిత్స నిర్ణయాలలో రోగులు మరియు వారి కుటుంబ సభ్యుల భాగస్వామ్యం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, కార్మికులకు అసంక్రమిత్ర వ్యాధులు రక్తపోటు,మధుమేహం, పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు ఇవ్వడం జరిగింది. వడ్డెర కాలనీ లో డ్రై డే ఫ్రైడే డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ మరియు వైద్య సిబ్బంది వడ్డెర కాలనీ వాసులకు డ్రైడే ఫ్రైడే,డ్రై డే ట్యూస్డే మీద అవగాహన కల్పించారు, డ్రై డే పాటించడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా, పుట్టకుండా, కుట్టకుండ ఉండడం జరుగుతుందని డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, మన దరికి రావని ఒకవేళ డ్రైడే పాటించకపోతే అనారోగ్యం బారిన పడతారని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అనుకోకుండా అనారోగ్యం బారిన పడితే అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సదానందం, శరత్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్, రాజు, ఆరోగ్యశాఖ సిబ్బంది సాజిదా పర్వీన్, నరేందర్, మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# కొత్తపల్లి విద్యార్థి ముడి నవీన్ సాయి అరుదైన ఘనత

## - ప్రతిష్టాత్మక కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీలో ఉత్తీర్ణత

## - సర్టిఫికెట్ ప్రదానం చేసిన సిఎంఏ సిఎఫ్ఓ అలోక్ ఆచారి

మదనపల్లె (ప్రజా సీమ) :



అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,కొత్తపల్లికి చెందిన ముడి మహేష్ బాబు కుమారుడు ముడి నవీన్ సాయి అరుదైన ఘనత సాధించారు.జాతీయస్థాయి లో అత్యంత కఠినమైన,ప్రతిష్టాత్మక కోర్సుల్లో ఒకటైన సిఎంఏలో ఉత్తీర్ణత సాధించి శభాష్ అనిపించాడు.జూన్ 2026లో జరిగిన సిఎంఏ ఫైనల్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించి సత్తాచాటాడు.కర్ణాటక రాజధాని బెంగళూరు నగరం జయనగర్ ఆడిటోరియంలో నిర్వహించిన సిఎంఏ స్నాతకోత్సవం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఎంఏ సిఎఫ్ఓ అలోక్ ఆచారి చేతులు మీదుగా ముడి నవీన్ సాయికి సిఎంఏ కాన్వకేషన్ అందుకున్నారు.ఈ సందర్భంగా నవీన్ సాయి మాట్లాడుతూ ఇష్టపడి చదివితే ఎటువంటి కఠినమైన పరీక్షలలోనైనా ఉత్తీర్ణత సాధించవచ్చునన్నారు.ప్రొఫెసర్లు బోధించిన పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని,ప్రణాళికా బద్ధంగా చదవడం ద్వారానే ఈ విజయం సాధ్యమైందన్నారు. విద్యార్థి తండ్రి కొత్తపల్లి మహేష్ బాబు మాట్లాడుతూ నా కుమారుడు ప్రతిష్టాత్మకమైన సీఎంఏ కోర్సును పూర్తి చేయడం ఆనందం ఉందన్నారు.చిన్నతనం నుండే నవీన్ సాయికి చదువు అంటే ఎంతో ఆసక్తి అని,దీనిని గుర్తించి తాము అతని ప్రోత్సహించామన్నారు.నా కుమారుడి విజయానికి సహకరించిన అధ్యాపకులు,తోటి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ముడి నవీన్ సాయి సిఎంఏ కోర్స్ దిగ్విజయంగా పూర్తి చేయడం అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం,కొత్తపల్లి గ్రామానికే గర్వకారణమని కొనియాడారు.నవీన్ సాయి విజయం వెనుక నిరంతర కృషి,కఠోర శ్రమ దాగి ఉందన్నారు.ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ నేపథ్యంలో ముడి నవీన్ సాయికి పట్టణ ప్రముఖులు,విద్యావేత్తలు,విద్యాసంస్థల అధినేతలు శుభాకాంక్షలు తెలిపారు.



# జాతీయ స్థాయి క్విజ్ పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

## - డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ ప్రశంసం

వేంపల్లె ప్రజాసీమ:

ఐఐఎం ఇండోర్ లో జరిగే జాతీయ స్థాయి ప్రజ్ఞ-ది బిజినెస్ క్విజ్ ఫైనల్స్ పోటీలకు ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ విద్యార్థుల బృందం ఎంపికైంది. దేశవ్యాప్తంగా వివిధ కళాశాలలకు చెందిన వందలాది బృందాలు ఈ పోటీలో పాల్గొనగా, 500 లకు పైగా బృందాలు ఈ కార్యక్రమం కోసం నమోదు చేసుకున్నాయి. ప్రాథమిక దశ పోటీ అనంతరం ఆర్కేవ్యాలికి చెందిన ఓ.శ్రీచక్రరెడ్డి, సి.శ్రీజారెడ్డి బృందం సభ్యులు జాతీయ స్థాయి ఫైనల్స్ కు ఎంపికైన బృందాల్లో స్థానం సంపాదించింది. ఈ విజయం విద్యార్థుల వ్యాపార పరిజ్ఞానం, సమకాలీన అంశాలపై అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యం, పోటీ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోందని డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ వెల్లడించారు. జాతీయ స్థాయి పోటీకి అర్హత సాధించిన టీమ్ 7 విద్యార్థులను అభినందించారు. రాబోయే ఫైనల్స్ లో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.



# 20న ఉచిత మెగా వైద్య శిబిరం

## - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్

వేంపల్లె ప్రజాసీమ:



ఈనెల 20వ తేదిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చేసినట్లు ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా)అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్ వెల్లడించారు. ఆదివారం వాసవి కళ్యాణ మండపంలో అవోపా ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. ఆర్థో, న్యూరో, ఆప్తమాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, సాధరణ సమస్యలకు సంబంధించిన ప్రముఖ డాక్టర్లచే ఉచిత వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వేంపల్లె మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు అవోపా కార్యవర్గాన్ని సంప్రదించాలని కోరారు.

# మిట్స్‌లో విదేశీ విద్య,ఉపాధి అవకాశాలపై అతిథి ఉపన్యాసం

## - విదేశాల్లో ఉన్నత విద్యకు ఉపకార వేతనాలు దోహదం

## - హాజరైన షార్జా ఎంబ్రిచర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఆర్ మధుమితా





మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం వారు శుక్రవారం గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ఆపర్చునిటీస్ : స్టడీ అండ్ వర్క్ అబ్రాడ్ అనే అంశంపై విద్యార్థులకు అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జా యూనివర్సిటీ సిటీలోని (ఎంబ్రిచర్) సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మధుమితా ఎస్.ఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మధుమితా ఎస్.ఆర్ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని ఆశించే విద్యార్థులకు ప్రత్యక్షంగా విదేశీ విశ్వవిద్యాలయాలు అందించే స్కాలర్‌షిప్ లు అందిస్తున్నాయన్నారు.విదేశాల్లో ఉన్నత విద్య,అంతర్జాతీయ కెరీర్ అవకాశాల కోసం చివరి నిమిషంలో కాకుండా విద్యార్థులు తమ చదువు ప్రారంభ దశ నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలన్నారు.విద్యార్థులు ముందుగా తమ కెరీర్ లక్ష్యాలను గుర్తించి,వాటికి అనుగుణంగా ఉన్నత విద్యా కోర్సులు,యూనివర్సిటీ లను ఎంపిక చేసుకోవాలన్నారు .విద్యార్థుల విద్యార్హతలు ఆసక్తి మరియు కెరీర్ లక్ష్యాలను బట్టి సరైన యూనివర్సిటీ మరియు కోర్సు ఎంపికలో సహకరిస్తామన్నారు.అంతర్జాతీయ అవకాశాలను పొందేందుకు కేవలం విద్యా మార్కులు మాత్రమే కాకుండా సాంకేతిక నైపుణ్యాలు,ప్రాజెక్టులు,ఇంటర్న్‌షిప్‌లు,సర్టిఫికేషన్లు,క మ్యూనికేషన్ నైపుణ్యాలు, సాధించిన విజయాలతో సమగ్ర విద్యార్థి ప్రొఫైల్‌ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రొఫెషనల్ రెజ్యూమ్,విద్యా ధ్రువపత్రాలు, ఇంటర్వ్యూ సన్నద్ధత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో పరస్పర సంబంధాలు, సమావేశాలు,అంతర్జాతీయ కార్యక్రమాలు,స్టూడెంట్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌లు, విద్యా-వృత్తిపరమైన సహకార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,అసోసియేట్ డైరెక్టర్-ఇంటర్నేషనల్ రిలేషన్స్-యు.విజయలక్ష్మీ,విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ బి.నాగరాజన్,కె.కవిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 70 ఏళ్ల నాటి కాలువలకు మళ్లీ పూర్వ వైభవం

## పూడిక, పిచ్చిమొక్కల తొలగింపుతో విశాలంగా మారుతున్న పీబీసీ.. హర్షం వ్యక్తం చేస్తున్న చిత్రాడ రైతులు

పిఠాపురం (ప్రజా సీమ )

పిఠాపురం బ్రాంచ్ కెనాల్ (పీబీసీ) ప్రధాన కాలువకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని చిత్రాడ గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో, కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనల మేరకు పీబీసీ ప్రధాన కాలువలో లాంగ్‌స్టిక్ మెషీన్లతో డీసిల్టింగ్, జంగిల్ క్లియరెన్స్ పనులు కొనసాగుతున్నాయి.పిఠాపురం మండలం చిత్రాడ గ్రామం వద్ద జరుగుతున్న కాలువ పనులను గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీ మురాలశెట్టి సునీల్ కుమార్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్,క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయా లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తాము ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నామని, సుమారు 70 ఏళ్ల క్రితం కాలువలు తవ్విన సమయంలో అవి ఎంతో విశాలంగా, శుభ్రంగా ఉండేవని తెలిపారు. అయితే కాలక్రమేణా కాలువల్లో భారీగా పూడిక పేరుకుపోవడంతో పాటు పిచ్చిమొక్కలు, జంగిల్ పెరగడంతో కాలువల విస్తీర్ణం దాదాపు సగానికి తగ్గిపోయిందని చెప్పారు.ప్రస్తుతం చేపడుతున్న డీసిల్టింగ్, జంగిల్ క్లియరెన్స్ పనులతో కాలువలు మళ్లీ విశాలంగా, శుభ్రంగా మారుతున్నాయని రైతులు పేర్కొన్నారు. “70 ఏళ్ల క్రితం కాలువలు తవ్వినప్పుడు ఎలా ఉన్నాయో.. ఇప్పుడు మళ్లీ అలా కనిపిస్తున్నాయి” అంటూ సంతోషం వ్యక్తం



చేశారు.కాలువల పూడిక తొలగింపు, జంగిల్ క్లియరెన్స్‌తో సాగునీటి ప్రవాహానికి ఇబ్బందులు తగ్గి, రైతులకు ప్రయోజనం కలుగుతుందని వారు తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం చేపడుతున్న ఈ పనులు చిరకాలం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ శ్రీ సంతోష్ కుమార్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ పెంకే జగదీష్, చిత్రాడ జనసేన గ్రామ ఇన్‌చార్జ్ శ్రీ నంద్యాల జాన్, వైస్ ఇన్‌చార్జ్ శ్రీ దేశిరెడ్డి సతీష్, శ్రీ బావిశెట్టి నందీశ్వరరావు, శ్రీ పెంట వెంకటేష్, శ్రీ పాలూరి మల్లేశ్వరరావు, శ్రీ కుక్కల శ్రీనివాస్, శ్రీ కోలా శ్రీనివాస్, స్థానిక రైతులు, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబుకు ఘన సన్మానం





## అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారని ప్రశంసలు

పిఠాపురం (ప్రజా సీమ )

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్, పిఠాపురం మండల జడ్పీటీసీ సభ్యుడు బుర్రా అనుబాబు పదవీకాలం సెప్టెంబర్ 23తో ముగియనున్న నేపథ్యంలో శుక్రవారం పిఠాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, మండల సభ్యులు, నియోజకవర్గ నాయకులు, అభిమానులు కలిసి ఆయనకు శాలువా కప్పి గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్‌గా అనుబాబు పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయన ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.అనంతరం పిఠాపురం మండల ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు ను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు , జనసేన నాయకులు వూటా నానిబాబు , వెన్నా జగదీష్ , అన్నవరం దేవస్థానం కమిటీ సభ్యులు తోలేటి శిరీష గారు , మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి ప్రకాష్ ,గోవిందరాజులు ,తదితరులు పాల్గొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు హాజరై బుర్రా అనుబాబుని అభినందించారు.

# శాంతి లింగేశ్వరునికి వెండి ఆభరణాల వితరణ,,

## రాచమల్లు పుల్లారెడ్డి కుటుంబ సభ్యుల అందజేత

పుల్లంపేట, ప్రజాసీమ:



రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం లో వెలసిన ప్రసిద్ధ శ్రీ శాంతి లింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి దాదాపు ఒకటిన్నర లక్షల రూపాయల విలువచేసే వెండి ఆభరణాలనుపుల్లంపేట వాస్తవ్యులు రాచమల్లు పుల్లారెడ్డి కుటుంబం అందజేశారు, ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి ఈ ఆభరణాలను వేదమంత్రాల సాక్షిగా పండితుల సమక్షంలో స్వామివారికి అందజేసి స్వామి వారి కృప తమపై ఉండాలని రాచమల్లు పుల్లారెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లంపేట శాంతి లింగేశ్వర స్వామి ఎంతో మహిమ గల వారిని తాము అనుకున్న కోరికలు నెరవేరాయని, స్వామివారి కృప తమపై ఉండడంతో తమ కుటుంబం, ఆడపడుచులు , పిల్లలు ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉన్నారని, అందుకే స్వామివారికి వెండి ఆభరణాలు బహుకరించామని రాచమల్లు పుల్లారెడ్డి, రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు. కుటుంబ సమేతంగా స్వామివారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం తమకు ఎంతో అందంగా ఉందని, శాంతి లింగేశ్వర స్వామి నమ్ముకున్న వారికి ఎల్లప్పుడూ మేలే జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ జనరల్ సెక్రటరీ నాగోతు రమేష్ నాయుడు, రాజంపేట పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు సాయి లోకేష్, పుల్లంపేట మండలం బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# పుంగనూరులో ప్రజా దర్బార్ నిర్వహించిన మధుసూదన్ నాయుడు!

**పుంగనూరు ప్రజాసీమ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా పుంగనూరు పట్టణం నందు శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి మధు సుధన్ నాయుడు హాజరై ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. పట్టణం , మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను ఇంచార్జ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యను ఓపికగా విని, సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రాయల్, ఎస్.కె రమణారెడ్డి, దేశాధి ప్రకాష్ ,సుబ్రహ్మణ్యం రాజు, సమీపతి యాదవ్, సోమల శ్రీనివాసులు, సురేష్, బగ్గిడి గోపాల్, రత్నమ్మ, ఇబ్రహీం, సుహేల్ భాష, వెంకటరమణ రాజు, ఆదినారాయణ, సుబ్రహ్మణ్యం, బాలాజీ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# యుపిఐపై విపక్షాల ఆరోపణలు అర్ధరహితం

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

**వేంపల్లె ప్రజాసీమ:**

డిజిటల్ చెల్లింపుల విప్లవానికి ప్రతికగా నిలిచిన యుపిఐపై విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు పక్కన పెట్టి రాజకీయ విమర్శలకు పరిమితం అవుతున్నట్లు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. యుపిఐ అంటే కేవలం ఒక చెల్లింపు యాప్ కాదని, బ్యాంక్ లు, వినియోగదారులు, చిన్న వ్యాపారులు, రైతులను ఒకే డిజిటల్ చెల్లింపు వ్యవస్థలో అనుసంధానించిన మౌలిక వసతి అని అన్నారు. ఛార్జీల విషయంలో ప్రజలను అయోమయానికి గురిచేసే ప్రచారం సరికాదన్నారు. ఓ వ్యక్తి నుండి మరోక వ్యక్తికీ లావాదేవీలు పూర్తిగా ఉచితమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. ఎండిఆర్ అనేది ప్రజలపై ప్రభుత్వం విధించే పన్ను కాదని, అది చెల్లింపు వ్యవస్థలోని సంబంధిత భాగస్వాముల మధ్య ఉండే వ్యవస్థాగత ఛార్జీ అని అన్నారు. వాస్తవాలను వక్రీకరించే ఆరోపణలపై ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పలత, రంగారెడ్డి, దశరథ్, శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# 80 శాతం సబ్సిడీపై ఉలవ విత్తనాలు

## కలకడలో 250 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులోకి

**కలకడ ప్రజాసీమ :**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 80 శాతం సబ్సిడీపై ఉలవ విత్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది.కలకడ మండలానికి మొత్తం 250 క్వింటాళ్ల ఉలవ విత్తనాలను కేటాయించి, మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. శుక్రవారం ఆయా రైతు సేవా కేంద్రాల్లో ఉలవ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.ప్రకృతి వ్యవసాయంలోనూ విత్తనాల పంపిణీఅలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా రూ.330కే వివిధ రకాల విత్తనాలను రైతులకు అందిస్తున్నారు. ఇందులో అలసందలు 1 కిలో, అనప 1 కిలో, జొన్నలు అర కిలో చొప్పున కలిపి ఒక ప్యాకేజీగా అందజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటరమణ, ఏఎంసీ సభ్యులు అలీ, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారి ఎం.ఆర్. శ్రీనివాస్, రైతు సేవా కేంద్రం సిబ్బంది ఇంద్రజ, లోకేష్, అనిల్, శ్రావణితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# భాకరాపేటలో ఘనంగా వినాయక నిమజ్జనం

## వేలం పాటలో రూ.1లక్ష 55 లడ్డును దక్కించుకున్న తుర్రా వెంకటసుబ్బయ్య

## అంగరంగ వైభవంగా మేళ తాళాలతో ఘనంగా ఊరేగింపు





**సిద్ధవటం ప్రజా సీమ**

వినాయకుని ఉత్సవాల్లో భాగంగా గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడు మేళ తాళాల మధ్య ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. సిద్ధవటం మండలంలోని భాకరాపేట గ్రామం నందు శ్రీ వరసిద్ధి వినాయక 22వ వార్షికోత్సవం సందర్భంగా గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడిని శుక్రవారం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల తహసిల్దార్ విజయ్ కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారని 12 కేజీల లడ్డు వేలం పాట నిర్వహించగా హెచ్చుదారుడుగా తుర్రా వెంకటసుబ్బయ్య రూ. 1లక్ష 55 వేలకు దక్కించుకున్నారని చెరుకుల వేలం పాటలో ముత్తూరు నాగార్జున 6 వేలకు దక్కించుకున్నాడు. ముత్తూరు నాగేంద్ర (గాని )కలశం చెంబు వేలంపాట నిర్వహించగా రూ.12 వేలకు దక్కించుకు న్నారు. ఆలయ సంప్రదాయాలతో ఘనంగా భాజా భజంత్రీల మధ్య విఘ్నేశ్వరుని సిద్ధవటం పెన్నానది వద్దకు నిమజ్జనానికి గణనాథుని తరలించారు. వినాయక ఉత్సవాలకు సహకరించిన గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# అమ్మచెరువుకు చేరుకున్న హంద్రీ-నీవా జలాలు

## - నియోజకవర్గంలో చెరువులను పూర్తిస్థాయిలో నింపుతాం

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం





**మదనపల్లె (ప్రజా సీమ) :**

హంద్రీ-నీవా జలాల రాకతో మదనపల్లె పట్టణం, అమ్మచెరువు జలకళను సంతరించుకుందని,చెరువును సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు.శుక్రవారం అమ్మచెరువును సందర్శించిన ఆయన జరుగుతున్న అభివృద్ధి,జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించారు.చెరువు పరిధిలో ఉన్న ఆక్రమణలను సర్వే ఆధారంగా గుర్తించి తొలగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.తెలియక చెరువు పరిధిలో నిర్మాణాలు లేదా ఇతర ఆక్రమణలు చేపట్టిన వారు స్వచ్ఛందంగా వాటిని తొలగించుకోవాలని కోరారు.చెరువును పరిరక్షించడంతోపాటు భవిష్యత్తులో ఆక్రమణలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.టన్నెల్ నుంచి అమ్మచెరువుకు నీటి సరఫరా ప్రారంభమైందని ,ప్రస్తుతం నీరు చెరువులోకి చేరుతోందని తెలిపారు.మరింత నీటిని తీసుకువచ్చి చెరువును నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మదనపల్లెలోని ఇతర చెరువులు,సమ్మర్ స్టోరేజీ ట్యాంకులతోపాటు గుంటువారిపల్లి,చిప్పిలి ప్రాంతాల్లోని చెరువులను నింపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు .మదనపల్లెకు శాశ్వత నీటి పరిష్కారం కల్పించడమే తమ లక్ష్యమన్నారు .అమ్మచెరువు అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉన్నప్పటికీ పనులు నిలిచిపోవని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఐదు ప్రొక్లైనర్లు,జేసీబీలతో జంగిల్ క్లియరెన్స్ పనులు రాత్రింబవళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. అవసరమైన నిధులు సమకూర్చి పనులను పూర్తిచేస్తామని, చెరువు అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ప్రమీల, ఇంజనీరింగ్ అధికారులు,టిడిపి నాయకులు రాటకొండ శ్రీనివాసులు నాయుడు,డి.రమేష్ రెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం,ఇడగొట్టి రెడ్డి శేఖర్ (డ్యాన్స్ రెడ్డెప్ప), యర్రబల్లి వెంకటరమణారెడ్డి, మండిపల్లి మధుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి,రెడ్డి రాయల్,రామిశెట్టి రెడ్డి కేశవ,చల్లా చలపతి,కాశీ శ్రీరామ్ వాల్మీకి,ప్రభాకర్ ,పసుపులేటి శ్రీనివాసులు,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# పి.దొంతమూరులో హెచ్ఐవీ పరీక్షల శిబిరం- అవగాహన ర్యాలీ







## 71 మందికి రక్త పరీక్షలు.. అందరికీ నెగెటివ్.

**పిఠాపురం (ప్రజా సీమ )**

మండలం పి.దొంతమూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం హెచ్ఐవీ రక్తామూల్యాంకన శిబిరం, 'ఇంటెన్సిఫైడ్ ఐఈసీ' అవగాహన ర్యాలీ అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఏపీ శాక్స్ , జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డాక్టర్ చలమయ్య, సీపీఎం బాలాజీ, సీఎస్ఓ బుచ్చిబాబుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి జనసేన పార్టీ గ్రామ కమిటీ ఇన్‌ఛార్జ్ కర్రి హరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రక్త పరీక్షల కోసం విచ్చేసిన గ్రామీణులకు కౌన్సెలర్ శివన్నారాయణ తొలుత వ్యాధులపై ప్రాథమిక అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ భవానీ గ్రామానికి చెందిన 71 మందికి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించగా, అందరికీ నెగెటివ్ అని నిర్ధారణ అయ్యింది.అనంతరం గ్రామంలో ప్రజలకు ఎయిడ్స్, టీబీ, కుష్టు వ్యాధులపై అవగాహన కల్పిస్తూ 'ఇంటెన్సిఫైడ్ ఐఈసీ' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఇన్‌ఛార్జ్ కర్రి హరిబాబు మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా సచివాలయ స్థాయిలోనే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. హెచ్ఐవీ, టీబీ, కుష్టు వంటి వ్యాధుల పట్ల గ్రామీణులకు సరైన అవగాహన ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు రాజబాబు, ఎంఎల్హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, మొబైల్ ఐసిటిసి సిబ్బంది, లింక్ వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ రామకృష్ణ, రమణమ్మ, జనసేన పార్టీ నాయకులు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసీమ

# విఘ్నాలన్నీ తొలిగి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## - మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

## - విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**వేంపల్లె ప్రజాసీమ:**

వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, విఘ్నాలన్నీ తొలిగిపోయి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆ గణనాథున్ని వేడుకున్నారు. స్థానిక పుల్లయ్య తోటలోని వినాయకుని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విఘ్నేశ్వరుడు జ్ఞానానికి, వివేకానికి, విజయానికి ప్రతీక అని, మన సంస్కృతి, ఆధ్యాత్మిక చైతన్యానికి వినాయక చవితి నిలువెత్తు నిదర్శనమన్నారు.అలాగే ఈ వేడుకల్లో వైసిపి నేత రాచినేని వేణుగోపాల్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసిరెడ్డి ఆది, పుల్లయ్యతోట నాగేష్, దివాకర్ రెడ్డి, భూషణ్, హరి, పవన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# రహవీర్ లఘుచిత్రంతో రోడ్డు ప్రమాదాలపై అవగాహన

## - నిర్మాత శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్ స్పష్టం

## - ప్రారంభించిన జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి,డీఎస్పీ బుచ్చిరాజు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రోడ్డు ప్రమాదాల నివారణ,ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రూపొందించిన 'రహవీర్' లఘు చిత్రాన్ని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి,డీఎస్పీ బుచ్చిరాజు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజ హితం కోసం యువత ఇలాంటి సందేశాత్మక లఘు చిత్రాలను నిర్మించడం అభినందనీయమన్నారు.రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇటువంటి ప్రయత్నాలు ఉపయోగపడతాయని తెలిపారు.లఘు చిత్రం నిర్మాణానికి ఖర్చుకు వెనకాడకుండా ముందుకు వచ్చిన శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత,నిర్మాత అజయ్ కుమార్,చిత్ర యూనిట్ సభ్యులను అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి అభినందించారు.ఈ సందర్భంగా నిర్మాత అజయ్ కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు పాటించకపోవడం,అతివేగం కారణంగా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తద్వారా వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతున్నారన్నారు.రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ వారు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యం తీసుకొస్తున్నారని ప్రశంసించారు.రహవీర్ లఘుచిత్రం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకై యువతకు మంచి సందేశాన్ని అందించడమే మా ప్రయత్నం అన్నారు.లఘుచిత్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన అడిషనల్ ఎస్పీ,డి.ఎస్.పి,ట్రాఫిక్ సిఐ చాంద్ బాషాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.





# అనారోగ్యం కారణంగా విశ్రాంతి పొందుతున్న వైసిపి కార్యకర్త

## - పరామర్శించిన సమన్వయకర్త ఎస్.నిసార్ అహమ్మద్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

నియోజకవర్గంలోని రామసముద్రం మండలానికి చెందిన కరుడుగట్టిన వైయస్సార్సిపి అభిమాని ఖాదర్ వలి అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్నాడు.విషయం తెలుసుకున్న మదనపల్లె వైకాపా సమన్వయకర్త ఎస్.నిసార్ అహమ్మద్ వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ వైయస్సార్సిపి కోసం అహర్నిశలు శ్రమించే ఖాదర్ వలి అనారోగ్యంతో బాధపడుతున్నారని,ఆయనకు పార్టీ తరపున తగినంత సాయం అందిస్తామన్నారు.కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని,విపత్కర పరిస్థితుల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిసార్ అహమ్మద్ తోపాటు వైయస్సార్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈడిగపాలెంలో వినాయకుడిని దర్శించుకున్న చమర్తి, డాక్టర్ నవీన్ కుమార్

## చేరి బాలాజీ ఆధ్వర్యంలో యువత ఘన స్వాగతం

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట పట్టణంలోని ఈడిగపాలెం వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని శుక్రవారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజు, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ నవీన్ కుమార్ సందర్శించారు. లస్సీ చేరి బాలాజీ ఆహ్వానం మేరకు మండపానికి చేరుకున్న వారు వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడిగపాలెం యువకులు బాణసంచా పేల్చుతూ, అనుకూల నినాదాలతో చమర్తి జగన్‌మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను చమర్తి జగన్‌మోహన్ రాజు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు, స్థానికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# అన్నమయ్య నగర్‌లో తాగునీటి కోసం ప్రజల అవస్థలు

## ఏడాదిగా పైపుల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయింది.. బోర్ల నీరు కలుషితం అవుతోందని ఆందోళన

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట మండలం బోయినపల్లి గ్రామ పరిధిలోని అన్నమయ్య నగర్ (ఉద్దండం బ్రహ్మయ్య నగర్)లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఏడాది కాలంగా కాలనీలో ఏర్పాటు చేసిన తాగునీటి పైపుల ద్వారా నీరు సరఫరా కావడం లేదని తెలిపారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో సొంత బోర్ల నుంచి మోటార్ల ద్వారా నీటిని వినియోగించుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే కాలనీ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్ నుంచి డ్రైనేజీ పిట్ ద్వారా వెలువడుతున్న మురుగునీరు భూగర్భంలోకి చేరి తమ బోర్ల నీటిని కలుషితం చేస్తోందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. బోర్ల నుంచి వస్తున్న నీరు తాగేందుకు అనువుగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కలుషిత నీటి వినియోగంతో అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను అధికారులు తక్షణమే పరిశీలించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా శాశ్వతంగా మంచినీటి సరఫరా ఏర్పాటు చేసి, తమ తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించి కాలనీలో పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నిర్విరామంగా వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు

## - బాపూజీ మునిసిపల్ పాఠశాలకు కుర్చీలు వితరణ

## - వాసవి క్లబ్ అధ్యక్షుడు వివి కృష్ణారావు వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పర్మినెంట్ ప్రాజెక్టులో భాగంగా రామారావు కాలనీలో బాపూజీ మునిసిపల్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వాసవి క్లబ్ కు చేసిన విజ్ఞప్తి మేరకు దాదాపు 8 వేల రూపాయల విలువైన పది కుర్చీలను స్కూలు పాఠశాలకు అందజేయడం జరిగిందని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వివి కృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ సెక్రెటరీ ఇ.వినయ్ కుమార్,ట్రెజరర్ కోట చంద్రశేఖర్ గుప్తా,డిస్టిక్ అధికారులు,ఫాస్ట్ ప్రెసిడెంట్స్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు,క్లబ్ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వాసవి క్లబ్ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రెసిడెంట్ వివి కృష్ణారావు మాట్లాడుతూ మునిసిపల్ పాఠశాల హెచ్.ఎం కోరిక మేరకు పది కుర్చీలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.



# జడ్పీ జీ హెచ్‌ఎస్ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

**పిఠాపురం (ప్రజా సీమ )**

జడ్పీ గర్ల్స్ హై స్కూల్ గొల్లప్రోలు పాఠశాలలో 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులు శుక్రవారం పిఠాపురంలోని పావనీస్ బ్యూటీ పార్లర్‌ను ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా బ్యూటీ అండ్ వెల్‌నెస్ రంగానికి సంబంధించిన వివిధ అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. బ్యూటీ రంగంలో వినియోగించే పరికరాలు, అందించే సేవలు, వృత్తిపరమైన నైపుణ్యాలపై అవగాహన పొందారు. పాఠ్యాంశాలను ప్రాక్టికల్‌గా తెలుసుకునేలా విద్యార్థులకు ఈ సందర్శన ఉపయోగపడిందని పాఠశాల వర్గాలు తెలిపాయి.కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పావనీస్ బ్యూటీ పార్లర్ నిర్వాహకులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.






# సేవా సంకల్ప్ ద్వారా ఫ్రైడే డ్రైడే,కుష్టు వ్యాధిపై అవగాహన

## - డిప్యూటీ హెచ్.ఈ.ఓ మహమ్మద్ రఫీ వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ)**

: డి.ఎమ్.హెచ్.ఓ ఆదేశాల మేరకు డి.ఎమ్.ఓ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా శుక్రవారం రామారావు కాలనీలోని బాపూజీ పురపాలిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫ్రైడే డ్రైడే మరియు కుష్టువ్యాధిపై డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఖాళీలుల్లాఖాన్లు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ స్వచ్ఛాతాహి సేవా నిర్వహణలో భాగంగా అంటువ్యాధులైన దోమకాటు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా,డెంగీ,చికెన్ గున్యా వ్యాధులు నియంత్రణ చేయడానికి మనకున్న బ్రాహ్మస్త్రం ఫ్రైడే డ్రైడే తప్పకుండ పాటించాలన్నారు.నీరు నిల్వ చేసే తొట్లు,బాణలు,కడవలు,బకెట్స్,డ్రమ్స్ మొదలైన వాటిని ప్రతీ శుక్రవారం ఖాళీ చేసి గాలికి,ఎండకు ఆరబెట్టాలి.ఇలా చేయడం వల్ల ఆ నిల్వ నీటిలో దోమల గుడ్లు,లార్వాలు,ప్యూప దశలను సమూలంగా నాశనం చేయవచ్చునని విద్యార్థులుకు అర్థమయ్యేవిధంగా బ్యాన్నెర్స్,ప్లాకార్డ్స్ చూపించి విపులంగా చైతన్యం కల్పించారు.ప్రస్తుతం ఈ నెల 11తేదీ నుండి 24వ తేదీ వరకు ఇంటింటి కుష్టు వ్యాధిగ్రస్తుల సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.శరీరంపైన ఏ భాగంలో ఐనా స్పర్శ,నొప్పి,నవ్వ లేని మచ్చలు రాగి రంగులో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ ఉండవచ్చుని,ఈ మచ్చలు ఉన్న ప్రదేశంలో వెంటుకలు మొలచవు,చమటలు పట్టవని తెలిపారు.ఇటువంటి మచ్చలను తొలిదసలోనే గుర్తించి,నిర్ధారణ ఐన యెడల ఆరు నెలలు చికిత్స ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.అనంతరం విద్యార్థులను స్క్రీనింగ్ చేయడం జరిగింది.పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించి ఈరోజు తెలుసుకున్న ఆరోగ్య సమాచారం ఇంటికి వెళ్లి సాయంత్రం వారి తల్లితండ్రులు మరియు కుటుంబ సభ్యులకు తెలపలని కోరారు.మళ్లీ రేపు ప్రేయర్ లో ఇంటి దగ్గర చెప్పారా లేదా అని వారి తల్లితండ్రులకు ఫోన్ చేయడం జరుగుతుందన్నారు.అనంతరం విద్యార్థులుతో ప్రచార సామాగ్రితో నినాదాలు చేస్తూ గ్రూప్ ఫోటో తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్.ఎమ్ లీలా,ఏ.ఎన్.ఎం సంధ్య,హెల్త్ అసిస్టెంట్ కిరణ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# 20న ఉచిత కంటి వైద్యశిబిరం!

**పుంగనూరు ప్రజాసీమ :**

మండల పరిధిలోని చదళ్ల గ్రామంలో ఈనెల 20 వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అయూబ్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు.

# ప్రతి వినాయకుడికి రూ.2016 ల విరాళం: సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు

(ప్రజా సీమ)

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొల్పిన ప్రతి వినాయకుడికి రూ. 2016/- విరాళం ఇవ్వనున్నట్లు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. గతంలో మాదిరిగానే తన వంతుగా ఈ విరాళాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన వారందరికి ఈ చిరు కానుక అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శుక్రవారం రత్నాపూర్ గ్రామ లోని బేగంపేట ఎక్స్ రోడ్ లో పద్మశాలి సంఘం ఏర్పాటు చేసిన , రాంనగర్ లో బొడ్రాయి వద్ద, గొల్ల వాడ మీద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# వృద్ధుడికి భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్

(ప్రజా సీమ)

వృద్ధుడి పోషణ విషయంలో అండగా ఉండి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హరిత భరోసా ఇచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయానికి తన కుమారుడు తన పోషణ, బాగోగులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసేందుకు వచ్చిన కాగజ్ నగర్ మండలం బోడేపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య అనే వృద్ధుడి వద్దకు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు.వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వృద్ధుడికి భరోసా కల్పించారు.



# కురుమ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

## భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు..

(ప్రజా సీమ).

జమ్మికుంట పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం 13వ వార్డు ఆబాధి జమ్మికుంట మహా గణపతి వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భక్తి శ్రద్ధలతో భక్తులు గణపతి పూజలు, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అబాది జమ్మికుంట మహా గణపతి వద్ద కుల సంఘం ఆధ్వర్యంలో పూజ అనంతరం భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాలతో ఆబాది జమ్మికుంట ప్రాంతం భక్తులతో సందడిగా మారింది. ఆయా కార్యక్రమాల్లో నిర్వాహకులు, మహిళలు, భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



# చెత్తను వేరు చేయండి... గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచండి...!

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన -- వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

(ప్రజా సీమ)

పరిశుభ్రమైన గ్రామాలు, ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డిపిఓ అనూష పిలుపునిచ్చారు. అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ--2026-27 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపిఓ అనూష విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి సేకరించే విధానం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణం, నీటి పొదుపు, మొక్కల పెంపకం, ప్రకృతి పరిరక్షణ, గ్రామ పరిశుభ్రత వంటి అంశాలను వివరించారు.ఇళ్లలోనే చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించడం ద్వారా చెత్త నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి కుటుంబం, ప్రతి విద్యార్థి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల్లో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో స్వచ్ఛత, పచ్చదనం, చెత్త సేకరణ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 25 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తం చేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి మూడు బహుమతులను డిపిఓ అనూష చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన డిపిఓ అనూష.. చిన్ననాటి నుంచే పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాయుతమైన అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లో కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, సర్పంచ్ బానోత్ సదర్ లాల్, ఉపసర్పంచ్ తుల్లూరి ప్రకాశరావు, పాఠశాల హెచ్ఎం యోగితా వేణి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి యాకుబ్, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.స్వచ్ఛతపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా రానున్న రోజుల్లో పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన గ్రామాల నిర్మాణానికి బలమైన పునాది పడుతుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.




# ఘనంగా జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు

(ప్రజా సీమ)

పెద్దపల్లి జిల్లా ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం మండలంలోని అప్పన్నపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్ 14, 17 బాల, బాలికల విభాగంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించగా, జిల్లా స్థాయికి పలువురు క్రీడాకారులను ఎంపిక చేశారు. పాఠశాల హెడ్మాస్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటిల్లో క్రీడాకారులకు భోజన తదితర వసతి సౌకర్యాలను అప్పన్నపేట సర్పంచ్ ఆరె సంతోష్ సమకూర్చారు. అనంతరం నిర్వహించిన పోటిల్లో జిల్లా స్థాయికి పలువురిని ఎంపిక చేశారు. అలాగే ఎంపికైన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి, వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరే సంతోష్ కుమార్, దేవునిపల్లి సర్పంచ్ రేఖా సంతోష్ కుమార్, పాక్స్ చైర్మన్ సంపత్, ఆరే తిరుపతి, సత్యం రెడ్డి, వెంకటేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆరె సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన హెచ్ఎం, ఉపాధ్యాయులు, అధికారులకు ఆయన అభినందన తెలిపారు జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.




# గణనాథులను దర్శించుకున్న సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్

(ప్రజా సీమ)

కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టంపల్లె, బాపూజీనగర్, రాంనగర్ ప్రాంతాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పలు గణనాథుల విగ్రహాలను గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులతో మాట్లాడి ఏర్పాట్లను తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, పంచాయతీ కార్యదర్శి రాము, వార్డు సభ్యులు పచ్చునూరి రాజ్‌కుమార్, మేరుగు కుమార్, గోడిసెల లింగస్వామి, తూటి రాజు, నాయకులు గొట్టే సంపత్, మల్లారపు అరుణ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.







# నాయిని చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌస్ అలాం..

(ప్రజా సీమ).

జమ్మికుంట పట్టణంలో జరగనున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం నాయిని చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ గౌస్ అలాం, పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, వేగవంతంగా నిర్వహించేందుకు మూడు క్రేన్లతో నిమజ్జన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, ఏసీపీ శ్రీమతి మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి వసతి, లైటింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చనున్నట్లు తెలిపారు.పట్టణ ప్రజలు గణేష్ మండపాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం మరియు పోలీసు శాఖ జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని, భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు కోరారు...





# డాక్టర్ చందన ఆధ్వర్యంలో పేషంట్ సేఫ్టీ డే, అవగాహన కార్యక్రమం..

(ప్రజా సీమ).

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన ఆధ్వర్యంలో ప్రజలకు పేషంట్ సేఫ్టీ డే మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రభుదాసు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్, హాజరై మాట్లాడుతూ ఆరోగ్య సేవలు పొందుతున్న ప్రతి రోగికి సేఫ్, క్వాలిటీ మరియు రోగికి భద్రత వైద్యం అందించే సమయంలో సంభవించే ప్రమాదాలను తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశం అని దీర్ఘకాలిక వ్యాధులు అయిన గుండె జబ్బులు,మధుమేహం, క్యాన్సర్ మరియు శ్వాసకోశ వ్యాధుల చికిత్సలో రోగులకు సురక్షితమైన వైద్యం అందేలా చూడడం తప్పులను నివారించడం వైద్య చికిత్స మందుల వాడకం మరియు రోగ నిర్ధారణలో జరిగే పొరపాట్లను తగ్గించడం,రోగుల భాగస్వామ్యం, వైద్య చికిత్స నిర్ణయాలలో రోగులు మరియు వారి కుటుంబ సభ్యుల భాగస్వామ్యం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, కార్మికులకు అసంక్రమిత్ర వ్యాధులు రక్తపోటు,మధుమేహం, పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు ఇవ్వడం జరిగింది. వడ్డెర కాలనీ లో డ్రై డే ఫ్రైడే డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ మరియు వైద్య సిబ్బంది వడ్డెర కాలనీ వాసులకు డ్రైడే ఫ్రైడే,డ్రై డే ట్యూస్డే మీద అవగాహన కల్పించారు, డ్రై డే పాటించడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా, పుట్టకుండా, కుట్టకుండ ఉండడం జరుగుతుందని డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, మన దరికి రావని ఒకవేళ డ్రైడే పాటించకపోతే అనారోగ్యం బారిన పడతారని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అనుకోకుండా అనారోగ్యం బారిన పడితే అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సదానందం, శరత్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్, రాజు, ఆరోగ్యశాఖ సిబ్బంది సాజిదా పర్వీన్, నరేందర్, మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..






Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma